RNI-TELTEL/2017/72695

6 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :213

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# రేవంత్ రెడ్డి బీజేపీతో కలిసిపోయారు..

## కాంగ్రెస్ నుంచి గెలిచిన వాళ్లు ఆ పార్టీలోకి జంప్ అవుతారు: కేటీఆర్



- అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయని కాంగ్రెస్ ఇప్పుడు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇస్తోందని విమర్శ
- మోసాన్ని మోసంతోనే జయించి ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని పిలుపు
- కాంగ్రెస్ కడుపులో గుద్ది నోట్లో పిప్పరమెంట్ పెట్టే రకమని ఎద్దేవా

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బీజేపీతో కలిసిపోయారని, కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్లు బీజేపీలోకి జంప్ అవుతారని మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఆయన డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమీ చేయని కాంగ్రెస్ ఇప్పుడు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తోందన్నారు. హామీలతో ప్రజలను ప్రలోభపెట్టాలని చూస్తోందన్నారు. మోసాన్ని మోసంతోనే జయించి ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ వారికి అదానీ నుంచి చాలా డబ్బులు వస్తున్నాయట, కాబట్టి కాంగ్రెస్, బీజేపీలను దబాయించి డబ్బులు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. రైతు బంధు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు వస్తేనే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. గత తొమ్మిదేళ్లలో ఎన్నో పనులు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు కడుపులో గుద్ది, నోట్లో పిప్పరమెంట్ పెట్టే రకం అన్నారు. బీజేపీ నీళ్ల వాటాను తేల్చమంటే తేల్చడం లేదన్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రాజెక్టులపై కేసులు వేసి ఇబ్బంది పెడుతున్నారన్నారు.

# తెలంగాణలో బీజేపీ దూకుడు..

## బండి సంజయ్‌కు మళ్లీ కీలక బాధ్యతలు

- 14 కమిటీలను ఏర్పాటు చేసిన బీజేపీ నాయకత్వం
- పబ్లిక్ మీటింగ్స్ కమిటీకి చైర్మన్‌గా బండి సంజయ్
- వివేక్ వెంకటస్వామికి మేనిఫెస్టో, పబ్లిసిటీ కమిటీ బాధ్యతలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అసెంబ్లీ ఎన్నికల ముంగిట బీజేపీ నాయకత్వం దూకుడు పెంచింది. నిజామాబాద్ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేరుగా సీఎం కేసీఆర్ పై విమర్శలు చేయడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. అదే జోరుతో అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకు బీజేపీ ప్రణాళిక రచిస్తోంది. ఈ క్రమంలో ఎన్నికలే లక్ష్యంగా 14 కమిటీలను బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలకు చైర్మన్, కన్వీనర్లను నియమించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి నుంచి తప్పించిన బండి సంజయ్ కు కీలక బాధ్యతలు అప్పగించింది. పబ్లిక్ మీటింగ్స్ కమిటీకి చైర్మన్‌గా బండి సంజయ్ ను నియమించింది. ఇక పార్టీని వీడుతారన్న వార్తల నడుమ ఎన్నికల మేనిఫెస్టో, పబ్లిసిటీ కమిటీ చైర్మన్ గా వివేక్ వెంకటస్వామికి బాధ్యతలు అప్పగించింది. కన్వీనర్ గా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ గా

వివరాలు 2లో..




# నార్వే రచయిత జాన్ ఫోస్సేకు సాహిత్యంలో నోబెల్ బహుమతి

- 2023 సంవత్సరానికి గాను నోబెల్ దక్కించుకున్న నార్వేజియన్
- మాటల్లో చెప్పలేని అంశాలకు ఆయన వినూత్న నాటకాలు, గద్యాలు గళంగా మారాయని వెల్లడి
- ఏడేళ్ల వయస్సులో చావు అంచుల వరకు వెళ్లొచ్చిన జాన్ ఫోస్సే

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** 2023 సంవత్సరానికి సాహిత్యంలో నార్వేజియన్ రచయిత జాన్ ఫోస్సేను నోబెల్ బహుమతి వరించింది. జాన్ఫోసోకు ఈ ఏడాది సాహిత్య నోబెల్ వరించినట్లు నోబెల్ అకాడమీ ప్రకటించింది.

వివరాలు 2లో..



# దేశంలో తొలిగా మధ్యప్రదేశ్ లో మహిళలకు రిజర్వేషన్

- 35 శాతం రిజర్వేషన్లు కల్పించిన మధ్యప్రదేశ్ సర్కారు
- అటవీ శాఖ మినహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు వర్తింపు
- ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** విధాన సభ ఎన్నికల ముందు మధ్యప్ర దేశ్ రాష్ట్ర సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. మహిళలకు ఉద్యోగ నియామకాల్లో 35 శాతం రిజర్వేషన్ ఖరారు చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒక్క అటవీ శాఖను ఇందుకు మినహాయించింది. మధ్యప్రదేశ్ సివిల్ సర్వీసెస్

వివరాలు 2లో..

# ఒక్కో సింగరేణి కార్మికుడి ఖాతాలో రూ. లక్షా 53 వేలు




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. సింగరేణి లాభాల్లో వాటా బోనస్ గా ఒక్కో కార్మికుడికి రూ. 1.53 లక్షలు చెల్లించనుంది. బోనస్ మొత్తం రూ. 711.18 కోట్ల లాభాలను కార్మికులకు పంపిణీ చేయనుంది. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఈ నిధులను సింగరేణి యాజమాన్యం విడుదల చేసింది. అక్టోబర్ 16న కార్మికుల

వివరాలు 2లో..

# భారత్ తో సంబంధాలు దెబ్బతినొచ్చు..

- కొంత కాలానికి భారత్-అమెరికా సంబంధాలు బలహీన పడొచ్చన్న అమెరికా రాయబారి
- ఈ విషయంలో అమెరికా అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్న అభిప్రాయం
- దీనికి భిన్నంగా బైడెన్ ప్రభుత్వంలోని కొందరి సభ్యుల వాదన

వివరాలు 2లో..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారత్-కెనడా మధ్య వివాదం చివరికి ఏ మలుపు తీసుకుంటుందో అర్థం కాకుండా ఉంది. ఖలిస్థానీ ఉగ్రవాది (కెనడా దృష్టిలో నేత, సొంత పౌరుడు) హర్దీప్ సింగ్ నిజ్జర్ ను జూన్ నెలలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపగా, భారత ఏజెంట్లే ఈ పని చేసినట్టు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడం తెలిసిందే. ఇందుకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నాయంటూ, ఇదే విషయాన్ని ఐదు దేశాల ఇంటెలిజెన్స్

# ఇదుగో కొత్త రావణుడు...

## భారత్ ను ధ్వంసం చేయడమే ఇతని లక్ష్యం

## రాహుల్ పై బీజేపీ పోస్టర్

- రాహుల్ పై బీజేపీ తీవ్ర విమర్శలు
- ఓ దుష్ట శక్తిగా పేర్కొంటూ సోషల్ మీడియాలో పోస్టు
- ధర్మానికి వ్యతిరేకి... రాముడంటే ప్రబల విరోధం అని వివరణ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శల దాడిని బీజేపీ తీవ్రతరం చేసింది. సోషల్ మీడియాలో ఏకంగా రాహుల్ పై ఓ పోస్టర్ విడుదల చేసింది. రావణ్... కాంగ్రెస్ పార్టీ ప్రొడక్షన్... దర్శకత్వం జార్జ్ సోరోస్ అని పేర్కొంది. రాహుల్ ను రావణుడిగా పేర్కొంటూ బీజేపీ ధ్వజమెత్తింది. ఇదుగో కొత్త తరం రావణుడు... ఇతడు దుష్ట శక్తి. ధర్మానికి వ్యతిరేకి. రాముడంటే ప్రబల విరోధం. ఇతడి లక్ష్యం భారత్ ను ధ్వంసం చేయడమే అంటూ బీజేపీ వివరించింది. భారత్ ప్రమాదంలో ఉంది అంటూ క్యాప్షన్ పెట్టింది.

వివరాలు 2లో..



# తెలంగాణలో రెండేళ్లలో 22 లక్షల ఓట్ల తొలగింపు

- వెల్లడించిన కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్
- మూడ్రోజులుగా రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర ఎన్నికల బృందం
- అన్ని రాజకీయ పార్టీలతో సమావేశమైన బృందం




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

వివరాలు 2లో..

# నిర్మలా సీతారామన్‌తో సమావేశమైన ఏపీ సీఎం వైఎస్ జగన్

- ఢిల్లీ పర్యటనలో వరుసగా కేంద్రమంత్రులను కలుస్తోన్న జగన్
- విద్యుత్ బకాయిలు, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశంపై చర్చ!
- రేపు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఏపీ సీఎం భేటీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో వరుసగా కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్‌ను కలిశారు. తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలు, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ బకాయిలు, పోలవరం నిధులు తదితర అంశాలపై

వివరాలు 2లో..



# మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం అవుతుంది తెలంగాణ బీజేపీ. అందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల కోసం మొత్తం 14 కమిటీలను నియమించింది. మేనిఫెస్టో కమిటీ చైర్మన్?గా వివేక్ వెంకటస్వామి నియమించింది బీజేపీ అధిష్టానం. మేనిఫెస్టో కమిటీ కన్వీనర్ గా మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ గా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని నియమించారు. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ గా రాజ్ గోపాల్?రెడ్డి,

వివరాలు 2లో..



# మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా వివేక్ వెంకటస్వామి

- మొదటి పేజి తరువాయి
కన్వీనర్ గా దుగ్యాల ప్రదీప్ కుమార్, పబ్లిక్ మీటింగ్ కమిటీ చైర్మన్?గా బండి సంజయ్, కన్వీనర్ గా ప్రేమేందర్ రెడ్డి, ఇన్ ఫ్లుయెన్సర్ ఔట్ రీచ్ చైర్మన్ గా డీకే అరుణ, కన్వీనర్ గా పొంగులేటి సుధాకర్ రెడ్డి, పోరాటాల కమిటీ చైర్ పర్సన్ గా విజయశాంతి, కన్వీనర్ గా గొంగిడి మనోహర్ రెడ్డిని నియమించారు. %ూశ్రీంశీ =ఖుం% :- కాకా తయారుచేసిన నాయకులు దేశంలో పెద్ద ఎత్తున ఉన్నరు కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ గా ఇంద్రసేనారెడ్డి, ఛార్జ్ షీట్ కమిటీ చైర్మన్ మురళీధర్ రావు, సోషల్ మీడియా కమిటీ చైర్మన్ ధర్మపురి అర్వింద్, మీడియా కమిటీ చైర్మన్ గా రఘునందన్ రావు, సోషల్ అవుట్ రీచ్ చైర్మన్ గా ఎంపీ లక్ష్మణ్, కన్వీనర్ గా బూర నర్సయ్య గౌడ్ లను నియమించింది రాష్ట్ర బీజేపీ. హెడ్ క్వార్టర్స్ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ గా నల్లు ఇంద్రసేనారెడ్డి, కన్వీనర్ గా శృతి బంగారు, క్యాంపెయిన్ ఇష్యూస్ టేకింగ్ పాయింట్ కమిటీ చైర్మన్ గా వెదిరె శ్రీరామ్, కన్వీనర్ గా ఎన్. వీ.వీ. ఎస్ ప్రభాకర్ ను నియమించారు. ఎస్సీ నియోజకవర్గాల కో ఆర్డినేషన్ చైర్మన్ గా జితేంద్రారెడ్డి, కన్వీనర్ గా విజయరామారావు, ఎస్టీ నియోజకవర్గాల కో ఆర్డినేషన్ చైర్మన్ గా గరికపాటి మోహన్ రావు, కన్వీనర్ గా సోయం బాపూరావు, జాయింగ్ కన్వీనర్ గా రవీంద్ర నాయక్ ను నియమించారు.

# తెలంగాణలో బీజేపీ దూకుడు.. బండి సంజయ్‌కు మళ్లీ కీలక బాధ్యతలు

- మొదటి పేజి తరువాయి
కొండా విశ్వేశ్వర్ రెడ్డిలను నియమించింది. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్‌గా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చార్జిషీట్ కమిటీ చైర్మన్ గా మురళీధర్రావు, పోరాట కమిటీ చైర్మన్ గా విజయశాంతికి బాధ్యతలు అప్పగించింది. ఇక, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లో పార్టీ కార్యాలయంలో బీజేపీ పదాధికారుల సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి బీజేపీ అగ్రనేతలు కీలక నేతలు బీఎల్ సంతోష్, సునీల్ బన్సల్ హాజరయ్యారు.

ఎన్నికల వ్యూహాలపై సమావేశంలో చర్చిస్తున్నారు. రేపు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా కౌన్సిల్ సమావేశం జరగనుంది.

# కోదాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా మారుస్తా




గ్రామాల,పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
పట్టణాల్లో,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా
ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ పట్టణాన్నీ సర్వాంగ సుందరంగా మారుస్తా అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని 35,14, 18 వార్డులో కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. అనంతరం 100%ఎజ% ట్రాన్స్ఫారంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల,పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.పట్టణాల్లో,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా అని ఆయన తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కళ్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.






# సీసీ రోడ్లు లేకపాయే... అధికారులు మా గోస చూడకపోయే...



అనంతగిరి మండలంలోని వాయిలసింగవరం గ్రామంలో రోడ్ల పరిస్థితి బురద మయంగా మారి ఉన్నాయి. ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన రోడ్ల సమస్యకు తావు లేకుండా పోయింది.ఈ ప్రాంతంలో వార్డ్ మెంబర్ నివాసం ఉంటున్నా కానీ,పట్టించుకోకపోవడం ఒక కారణంగా చెప్పవచ్చు.ఈ రోడ్లపై వాహనాల రాకపోకలు,పాదచారులకు ఈ రోడ్లపై నడిస్తే ఎక్కడ కింద పడిపోయి హాస్పిటల్ లో చేరతామో అని ఆలోచన వచ్చారు. అంతేగాక ఈ ప్రాంతంలో ఇళ్లల్లోని మురుగునీరు వెళ్లే సదుపాయాలు లేక, సక్రమమైన డ్రైనేజీ నిర్మాణ వ్యవస్థ లేక ఈ రోడ్లపై నీరులు చేరి సిమెంట్ రోడ్ లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ ఏరియాలో నివసిస్తున్న ప్రజలకు మురుగునీటి వల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ విష జ్వరాలకు లోనై అనారోగ్య సమస్యలు కలిగి హాస్పటల్ పాల అవుతున్నారు.సక్రమంగా సీసీ రోడ్లు లేక ప్రజలకు ప్రయాణంకి ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా నిర్మిస్తున్నా హాస్పిటల్ కూడా ఈ ప్రదేశంలోనే ఉన్నది.దీనిపైన సర్పంచ్ బుర్ర వెంకటేశ్వర్లు స్పందించి కొంచెం ప్రజల అవసరాల నిమిత్తం వాడుకునే రోడ్ల సమస్యలను, డ్రైనేజీలు ఏర్పాటు చేసి అధికారులకు ఈ సమస్యకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఒక్కో సింగరేణి కార్మికుడి ఖాతాలో రూ. లక్షా 53 వేలు

- మొదటి పేజి తరువాయి
అకౌంట్లలో దసరా కానుక జమ కానుంది.
సింగరేణి సంస్థ ఈ ఏడాది రూ. రూ.2,222 కోట్ల లాభం సంపాదించింది. దీంతో కార్మికులకు ఇచ్చే వాటాను 30 నుంచి 32 శాతం పెంచాలని సీఎం కేసీఆర్ సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ వాటాను కార్మికులకు దసరా కానుకగా అందించాలని సింగరేణి సంస్థను ఆదేశించారు. దసరా పండుగకు వారం రోజుల ముందే చెల్లించాలని సూచించారు. దీంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సగటున ఒక్కో ఉద్యోగికి రూ. ఒక లక్ష 53 వేల రూపాయల వరకు లాభాల బోనస్ అందనుంది. గతేడాది రూ.368 కోట్లను కార్మికులకు బోనస్‌గా అందించారు.

# దేశంలో తొలిగా మధ్యప్రదేశ్ లో మహిళలకు రిజర్వేషన్

- మొదటి పేజి తరువాయి
నిబంధనలు, 1997కు ఈ మేరకు సవరణలు చేసింది. "సర్వీస్ నిబంధనలు ఎలా ఉన్నప్పటికీ, రాష్ట్ర సర్వీస్ పరిధిలో అన్ని పోస్ట్ లలో (అటవీ శాఖ మినహా) 35 శాతాన్ని మహిళలకు రిజర్వ్ చేస్తున్నాం"అని నోటిఫికేషన్ లో పేర్కొంది. పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో 35 శాతం మహిళలకు కేటాయిస్తామని ఇటీవలే మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటన చేయగా, తాజా నోటిఫికేషన్ లో అన్ని ఉద్యోగాలకు దీన్ని వర్తింపజేశారు. అలాగే, లాడ్లి బెహనా యోజన' పథకం కింద అర్హులైన ప్రతి మహిళకు ప్రతి నెలా అందించే రూ.1,250ని రేపే ఖాతాలో వేస్తామని, ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ఇవ్వడానికి కుదరదని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ మాదిరే మధ్యప్రదేశ్ రాష్ట్రానికి ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఇటీవలే పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం తెలపగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం దీనిపై సంతకం చేయడం తెలిసిందే.

# నార్వే రచయిత జాన్ ఫోస్సేకు సాహిత్యంలో నోబెల్ బహుమతి

- మొదటి పేజి తరువాయి
ఆయన రాసిన వినూత్న నాటకాలు, గద్యాలు... మాటల్లో చెప్పలేని ఎన్నో అంశాలకు గళంగా మారాయని స్వీడిష్ అకాడమీ తెలిపింది. జాన్ ఫోస్సే 1959లో నార్వేలోని హేగ్ సండ్ ప్రాంతంలో జన్మించారు. ఏడేళ్ల వయస్సులో ఘోర రోడ్డు ప్రమాదానికి గురై చావు అంచుల వరకు వెళ్లొచ్చారు. రచయితగా మారేందుకు ఈ ఘటన ఆయనకు స్ఫూర్తిగా నిలిచిందని అంటారు.

# భారత్ తో సంబంధాలు దెబ్బతినొచ్చు..

- మొదటి పేజి తరువాయి
కూటమి (ఫైవ్ ఐస్/అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్, కెనడా)కి నివేదించారు. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఆధారాలుంటే తమకు అందించాలని, తప్పకుండా పరిశీలిస్తామని ప్రకటించింది. దీనిపై కెనడా దర్యాప్తునకు భారత్ సహకరించాలని అమెరికా సూచించింది. దీనిపై భారత్ వైఖరిని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు, అమెరికా విదేశాంగ మంత్రికి విదేశాంగ మంత్రి జైశంకర్ తెలియజేశారు. ప్రపంచంలో భవిష్యత్ సూపర్ పవర్ కానున్న భారత్ తో సంబంధాలకే అమెరికా ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వొచ్చన్న విశ్లేషణ పలువురు నిపుణుల నుంచి వ్యక్తమైంది. ఈ దౌత్య వివాదం కెనడాకే నష్టం చేయవచ్చన్న అభిప్రాయం వినిపించింది. కానీ, భారత్ లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి తాజా వ్యాఖ్యలు.. కెనడాకే మద్దతు పలికేలా ఉన్నాయి. తన దేశ బృందంతో గార్సెట్టి పంచుకున్న అభిప్రాయాలు వెలుగు చూశాయి. కెనడాతో దౌత్య వివాదం ఫలితంగా భారత్-అమెరికా మధ్య సంబంధాలు కొంత కాలానికి దెబ్బతినొచ్చని గార్సెట్టి పేర్కొన్నారు. భారత్ తో సంబంధాలను అమెరికా తగ్గించుకోవచ్చన్నారు. ఈ విషయంలో అమెరికా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్టు పొలిటికో అనే పోర్టల్ కథనం పేర్కొంది. అయితే జోబైడెన్ ప్రభుత్వంలోని కొందరు మాత్రం భారత ప్రధాని నరేంద్ర మోదీతో సంబంధాలు సమీప కాలంలో మరింత సన్నిహితంగా ఉంటాయని నమ్ముతున్నారు.

# ఇడుగో కొత్త రావణుడు... భారత్ ను ధ్వంసం చేయడమే ఇతని లక్ష్యం

:కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శల దాడిని బీజేపీ తీవ్రతరం చేసింది. సోషల్ మీడియాలో ఏకంగా రాహుల్ పై ఓ పోస్టర్ విడుదల చేసింది. రావణ్... కాంగ్రెస్ పార్టీ ప్రొడక్షన్... దర్శకత్వం జార్జ్ సోరోస్ అని పేర్కొంది. రాహుల్ ను రావణుడిగా పేర్కొంటూ బీజేపీ ధ్వజమెత్తింది. ఇడుగో కొత్త తరం రావణుడు...
ఇతడు దుష్ట శక్తి. ధర్మానికి వ్యతిరేకి. రాముడంటే ప్రబల విరోధం. ఇతడి లక్ష్యం భారత్ ను ధ్వంసం చేయడమే అంటూ బీజేపీ వివరించింది. భారత్ ప్రమాదంలో ఉంది అంటూ క్యాప్షన్ పెట్టింది.

# నిర్మలా సీతారామన్‌తో సమావేశమైన ఏపీ సీఎం వైఎస్ జగన్

- మొదటి పేజి తరువాయి
చర్చించినట్లుగా తెలుస్తోంది.
భేటీ సమయంలో జగన్ వెంట ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి ఉన్నారు. నిర్మలా సీతారామన్‌కు జగన్ శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. కాగా, రేపు ఉదయం విజ్ఞాన్ భవన్‌లో వామపక్ష తీవ్రవాద నిర్మూలనపై జరగనున్న సదస్సుకు హాజరయ్యేందుకు ఢిల్లీకి వచ్చారు. ఈ క్రమంలో కేంద్రమంత్రులతోనూ భేటీ అవుతున్నారు. రేపు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సమావేశం కానున్నారు.

# తెలంగాణలో రెండేళ్లలో 22 లక్షల ఓట్ల తొలగింపు

- మొదటి పేజి తరువాయి
ఇప్పటికే కేంద్ర ఎన్నికల బృందం రాష్ట్రంలో పర్యటిస్తోంది. మూడు రోజుల పర్యటన నేటితో ముగి యనుంది. రాజకీయ పార్టీలు, రాష్ట్ర అధికారులు, పోలీసులు, ఇతర అధికారులతో కేంద్ర బృందం సమావేశమైంది. మరోవైపు రాష్ట్రంలో ఓటర్ల జాబితా నిన్న వెల్లడైంది. తాము అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యామని కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో అవకతవకలు జరగవచ్చని కొన్ని పార్టీలు అందోళన వ్యక్తం చేశాయని తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో 22 లక్షలకు పైగా ఓట్లను పరిశీలించి తొలగించామని ఆయన వెల్లడించారు. సమాజంలోని అన్ని వర్గాలను ఓటింగ్‌లో భాగస్వామ్యం చేస్తున్నామని ఆయన తెలిపారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

- 2వ విడత 200 మందికి బిసి బంధు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్



**శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకాన్ని తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ నివాసంలో తుంగతుర్తి నియోజకవర్గం లోని మండలాలు, గ్రామాల వారిగా వెనుకబడిన కులాలు/కుల వృత్తులకు సంబంధించిన 200 మంది లబ్ధిదారులకు ఒక్కొకరికి రూ.1,00,000 (ఒక లక్ష) రూపాయలు చెక్కులు పంపిణీ చేసి, కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేషం ఐఏఎస్ , జెడ్పీచైర్పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు , కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, కె. కిశోర్ గౌడ్ , రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ లు, మార్కెట్ చైర్మన్లు, ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు, చైర్మెన్ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కౌన్సిలర్ లు,రైతు బంధు సమితి సభ్యులు, మార్కెట్ డైరెక్టర్ లు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రంధాలయ చైర్మన్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లస్కర్ గూడ, సుర్మాయిగూడ, ఇనాంగూడ గ్రామాలలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు..



**శుభ తెలంగాణ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలు అభివృద్ధి చెందుతనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్దేశంతో అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని పలు గ్రామాలు లస్కర్ గూడ, సుర్మాయిగూడ, ఇనాంగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి నిధుల నుండి సుర్మాయిగూడ ఎస్సి కమ్యూనిటీ హాల్ కి 5 లక్షలు, లష్కర్ గూడా గౌడ సంఘం భవనానికి 5 లక్షలు, ఇనాంగూడ కార్తీక్ హెూమ్స్ సీసీ రోడ్డు కి 10 లక్షలు, లష్కర్ గూడా మహిళా సమైక్య భవనం కి జిల్లా పరిషత్ నిధుల నుండి 10 లక్షలు, అదేవిధంగా మండల నిధులనుండి గౌడ సంఘం భవనానికి 5 లక్షలు తో ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్, సర్పంచ్ ఏసురి పారిజాత శేఖర్, ఇనాంగూడా సర్పంచ్ అంతటి యశోద ఉషయ్య గౌడ్ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ గౌస్ పాషా, ఉప సర్పంచ్ దేశం అచీలేష్, వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, పద్మ ధనయ్య, నజీమా హమీద్, శ్రీకాంత్, లతా శ్రీశైలం, భాస్కర్, లింగస్వామి, రజిత శ్రీకాంత్, సుధాకర్, గౌడ సంఘం ప్రెసిడెంట్ పోచయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ దర్శన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన గాదరి కిషోర్



**శుభ తెలంగాణ :** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బహుజన తొలి విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేషం ఐఏఎస్ , జెడ్పీచైర్పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు , కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, కె. కిశోర్ గౌడ్ , రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్ , జెడ్పీ వైస్ చైర్మన్ వెంకట్ నారాయణ గౌడ్ , మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ మరియు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకుఇరువైపుల ఉన్న చెట్లను తొలగింపు.

- 50 వేల రూపాయల ఖర్చుతో శ్రమదానం చేసిన
- స్మార్ట్ ప్లస్ అధినేత భానోత్ మహేందర్ నాయక్.



**శుభ తెలంగాణ :** కురవి మండలం లోని కాంపల్లి గ్రామం నుండి రూపుల తండా ఎక్స్ రోడ్, రేకుల తండా, జగ్గయ్య తండా లలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగడం వల్ల వాహనదారులకు ఇబ్బంది జరుగుతూ ఉండడం వల్ల. వచ్చి పోయే వారికి ఇబ్బంది జరుగుతుంది. ఇది గమనించిన స్మార్ట్ ప్లస్ అధినేత బానోతు మహేందర్ నాయక్ తన తండాకు వచ్చేదారులు ఈ పిచ్చి మొక్కలను తొలగించుటకు సుమారు ఆరు కిలోమీటర్ల దూరం వరకు ఉన్న చెట్లను తీసివేయడానికి సుమారు 50 వేల రూపాయల ఖర్చును వెచ్చించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించారు. ఈ విషయంలోని చుట్టుపక్క తండాల వారు గ్రామస్తులు స్మార్ట్ ప్లస్ అధినేత బానోతు మహేందర్ నాయక్ ఔదార్యాన్ని కొనియాడారు. ప్రతి గ్రామంలో బానోతు మహేందర్ నాయక్ లాంటివారు ఒక్కరు ఉన్న గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తండాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సమాధానం కార్యక్రమంలో యువకులు తమ సంపూర్ణ సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భానోతు కృష్ణ, భానోతు విష్ణు, బానోతు జితేందర్ ,బానోతు వరుణ్, తేజావత్ జితేందర్ నాయక్, తేజ నవీన్ తదితరులు పాల్గొన్నారు.50 వేల రూపాయల ఖర్చుతో శ్రమదానం చేసిన స్మార్ట్ ప్లస్ అధినేత భానోత్ మహేందర్ నాయక్. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లోని కాంపల్లి గ్రామం నుండి రూపుల తండా ఎక్స్ రోడ్, రేకుల తండా, జగ్గయ్య తండా లలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగడం వల్ల వాహనదారులకు ఇబ్బంది జరుగుతూ ఉండడం వల్ల. వచ్చి పోయే వారికి ఇబ్బంది జరుగుతుంది. ఇది గమనించిన స్మార్ట్ ప్లస్ అధినేత బానోతు మహేందర్ నాయక్ తన తండాకు వచ్చేదారులు ఈ పిచ్చి మొక్కలను తొలగించుటకు సుమారు ఆరు కిలోమీటర్ల దూరం వరకు ఉన్న చెట్లను తీసివేయడానికి సుమారు 50 వేల రూపాయల ఖర్చును వెచ్చించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించారు. ఈ విషయంలోని చుట్టుపక్క తండాల వారు గ్రామస్తులు స్మార్ట్ ప్లస్ అధినేత బానోతు మహేందర్ నాయక్ ఔదార్యాన్ని కొనియాడారు. ప్రతి గ్రామంలో బానోతు మహేందర్ నాయక్ లాంటివారు ఒక్కరు ఉన్న గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తండాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సమాధానం కార్యక్రమంలో యువకులు తమ సంపూర్ణ సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భానోతు కృష్ణ, భానోతు విష్ణు, బానోతు జితేందర్ ,బానోతు వరుణ్, తేజావత్ జితేందర్ నాయక్, తేజ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఇందిరాపార్క్.. పూసల నిరాహార దీక్షను విజయవంతం చేయండి

- పూసల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శ్రీహరి



**శుభ తెలంగాణ :** ఈనెల 7న శనివారం రోజు హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే పూసల నిరాహార దీక్షను జయప్రదం చేయాలని పూసల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ వెనుకబడ్డ సంచార జాతి అయిన పూసల కులాన్ని రాష్ట్రంలో ఎంబీసీ లో, కేంద్రంలో డిఎన్టిలో కలపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. తెలంగాణలో పూసల కులానికి ఫెడరేషన్ ఉన్నదని ఒకే ఒక కారణంతో ఎంబీసీలో కలపలేదు అని అన్నారు. ఫెడరేషన్ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు బీసీ బంధు అని డబల్ బెడ్ రూమ్ అని ఎన్నో రకాల పథకాలు పెట్టిన పూసల కులానికి తీవ్ర అన్యాయమే జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కులాలలో రాజకీయ పలుకుబడి ఉన్న కొన్ని కులాలకే లోన్లు రావడం జరిగిందని తెలిపారు. పల్లెటూర్లలో గంపలు నెత్తిన పెట్టుకొని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీల ఇండ్ల వద్దకు వెళ్లి గాజులు, దువ్వెనలు, మసాలా దినుసులు అమ్ముకొని జీవనోపాధి సాగించే మేము అత్యంత వెనుకబడిన కులము కాదా అని ప్రశ్నించారు. నేడు అన్ని రకాల ఫ్యాన్సీ షాపులు గల్లికొకటి రావడం వలన జీవనోపాధి కోల్పోయాము అని తెలిపారు. గత పది సంవత్సరముల నుండి రాష్ట్రంలోని మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా కానీ న్యాయం జరగలేదు అని తెలిపారు. పూసల కులస్తులారా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి స్వచ్ఛందంగా తండోపతండాలుగా ఏడవ తారీఖు శనివారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే పూసల గోస నిరాహార దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయస్థాయి డ్రాప్ రో బాల్ లో తెలంగాణ జట్ల విజయకేతనం



**శుభ తెలంగాణ :** జాతీయ స్థాయి డ్రాప్ రో బాల్ క్రీడలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘజియాబాద్ లోని హైటెక్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ లో 29- 9- 2023 నుండి 2-10-2023 వరకు జరిగిన 13వ జాతీయస్థాయి సబ్-జూనియర్ మరియు జూనియర్ డ్రాప్ రో బాల్ టోర్నమెంట్ లో దేశం నుండి సుమారుగా 20 రాష్ట్రాలు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు సబ్ జూనియర్ బాలురు అండర్- 17 డబుల్స్ విభాగంలో టి. భవిన్, ఎం, రుతిక్, కే.ప్రణీత్, పి,సాత్విక్, లు ఫైనల్ లో ఉత్తరప్రదేశ్ వర్సెస్ తెలంగాణ జట్లు హెూరాహెూరీగా తలపడి, రెండో స్థానంలో నిలిచి, వెండి పతాకాన్ని కైవసం చేసుకుంది. బాలురు అండర్- 17 విభాగంలో వి. అమోఘ, కేరళ వర్సెస్ తెలంగాణ జట్లు తల పడగగా, తెలంగాణ జట్టు, మూడవ స్థానంలో, నిలిచి రజత పథకాన్ని కైవసం చేసుకున్నది. అలాగే అండర్ 17 మిక్స్ డబుల్ విభాగంలో సిహెచ్. తేజేశ్వరరావు, టి .మహంతి లు మహారాష్ట్ర వర్సెస్ తెలంగాణ జట్లు లు తలపడి, తెలంగాణ జట్టు మూడో స్థానంలో నిలిచి, రజక పథకాన్ని ,కైవసం చేసుకుంది. బాలికల అండర్ -17 సింగిల్ విభాగంలో జె.చరిష్మారెడ్డి, హిమాచల్ ప్రదేశ్ వర్సెస్ తెలంగాణ జట్లు లు హెూరా, హెూరీగా తలపడి , తెలంగాణ జట్టు మూడవ స్థానంలో నిలిచి,, రజక పథకాన్ని కైవసం చేసుకుంది. బాలికల అండర్ -17 త్రిపల్ విభాగంలో వి.సాయి హాసిని, ఏ. సహస్ర, ఆర్ .మాన్యత, వి.సిగద, ఏ. ప్రణవి, కే.శ్రీ వర్షిని లు చత్తీస్ ఘడ్ వర్సెస్ తెలంగాణ జట్లు పోటీపడి , తెలంగాణ జట్టు మూడో స్థానంలో నిలిచి, రజక పథకాన్ని కైవసం చేసుకుంది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డ్రాప్రో బాల్ రాష్ట్ర టెక్నికల్ కార్యదర్శి ఎండీ అక్బర్ బాబా క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్రాప్ రో బాల్ కోచ్ లు బి నవీన్, ఈ తరుణ్ ,పి గణేష్, ఏ అరుణ్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జిలు జే సురేందర్ అనూష రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

- 13వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ రాజు



**శుభ తెలంగాణ :** ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని నిరుపేదల పాలిట సీఎం సహాయనిధి వరంలాంటిదని 13వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డుకు చెందిన శామల బొందయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో, ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. వార్డు కౌన్సిలర్ సుల్తాన్ రాజు సహకారంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, రూ.14వేల విలువైన చెక్కు మంజూరైంది. 13వ వార్డు రామ్ నగర్ కాలనీలోని శ్యామల బొందయ్య ఇంటికి వెళ్లి, మంజూరైన రూ.14వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కును కౌన్సిలర్ సుల్తాన్ రాజు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 13వ వార్డు అధ్యక్షుడు గుణమోని మల్లేష్ యాదవ్, చెవగోని వెంకటేశం గౌడ్, తొర్పునూరి బాబు గౌడ్, చెవగోని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాలో రోజ్ బర్డ్స విద్యార్థుల ప్రతిభ

- 3 బంగారుపతకాలు, 2 వెండి పతకాలు,9 కాంస్య పతకాలు
- కరస్పాండెంట్ జానీ బేగం



**శుభ తెలంగాణ :** ఆది యోగ పరమేశ్వర యోగ ఫౌండేషన్ నిర్వహించిన 2 వ రాష్ట్ర స్థాయి యోగా పోటీలు హైదరాబాద్ కూకట్ పల్లి లో జరిగినవి. ఈ పోటీల్లో స్థానిక చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రోజ్బడ్స్ స్కూల్ విద్యార్థులు పాల్గొని యోగాలో తమదైన శైలిలో సత్తా చాటారు .స్కూల్ కి చెందిన విద్యార్థులు 3 బంగారు పతకాలు,2 వెండి పతకాలు, 9 కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ జానీ బేగం తెలిపారు . ఈ సందర్భంగా రోజ్బడ్స్ స్కూల్ కరస్పాండెంట్ జానీ బేగం, డైరెక్టర్ నసీర్ బాబా విద్యార్థులను యోగా ఉపాధ్యాయురాలు సరితని ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జానీ బేగం మాట్లాడుతూ ఇలాంటి విజయాలు తమ పాఠశాల విద్యార్థులు స్కూల్ కి తీసుకురావడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఇలాగే జరగబోయే క్రీడ పోటీలలో చాలా పతకాలు సంపాదించాలి అని ఆకాంక్షించారు . పతకాలు సాధించిన వారిలో షాకీర్, నక్షత్ర, విష్ణువర్ధన్ బంగారు పతకాలు .ఐశ్వర్య, దీక్షిత్ వెండి పతకాలు. మానస, రాకేష్ ,అనీష్ ,స్నేహిత, సాత్విక్, ఉజ్వల్ ,యశ్వంత్, నీలాంజనేయులు కాంస్య పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు..

హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి..



**శుభ తెలంగాణ :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో పలు(2, 3, 4, 5, 6, 23) వార్డులలో పర్యటించి 9.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు 23వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సిద్ధంకి కృష్ణారెడ్డి, 23వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి కోట మల్లికార్జున్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజు పడే ప్రసక్తే లేదని తెలిపారు. 23వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోట మల్లికార్జునరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలంటే మరోసారి సీఎం గా కేసిఆర్ ను గెలిపియ్యాలన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
6 అక్టోబర్ 2023
www.subhatelangana.in


# పేదల సొంతింటి కలను సాకారం చేసిన గొప్ప నాయకుడు, మనసున్న మహారాజు ముఖ్యమంత్రి కేసీఆర్




- పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు
- ఎంతో పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హుల ఎంపిక
- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మూడవ విడత డ్రా లో వచ్చిన 1819 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పత్రాలు పంపిణి చేసిన ప్రభుత్వ విప్ గాంధీలి
- శేరిలింగంపల్లి లో మూడు విడతలలో కలిపి 2819 మంది లబ్దిదారులకు ఇండ్ల ను అందచేయడం జరిగినది.
- దివ్యాంగులు- 70, %ాజ -479, ాు% - 169 , ఇతరులు -2101 మొత్తం లబ్దిదారులు- 2819
- అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు
- ఒక్క పైసా ఖర్చు లేకుండా పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది
- అబ్బుర పరిచే ఆత్మగౌరవ సౌధం.. డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా తెల్లపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గృహ సముదాయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ మూడవ విడత డ్రా లో భాగంగ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ లో భాగంగ మూడవ విడతలో 1819 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ , సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ , %=ఖూ% రవీందర్ రెడ్డి, %ణ=ఖూ% శ్రీనివాస్, జోనల్ కమిషనర్ వెంకటేశం తో కలిసి ఇళ్ల పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్దిదారులు మాట్లాడుతూ మా ఇంట్లో నిజమైన పండుగ రోజు అని, ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని, మా లాంటి పేదలకు దైవం తో సమానమని, ఇల్లు లేని మా లాంటి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి స్వంత ఇంటి కల నెరవేర్చిన గొప్ప మనసున్న నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని, వారికి మేము జీవతాంతం ఋణపడి ఉంటామని, ఈ రోజు చాలా సంతోషమైన రోజు అని, ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి కేటీఆర్ కి, ఎంపీ రంజిత్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ కు ప్రత్యేక కృత్తతలు తెలియచేస్తున్నాం అని, హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతో పారదర్శకంగా ఎంపికైన అర్హులైన 2819 మంది లబ్దిదారులకు ఇండ్ల పత్రాలను అందించడం చాలా సంతోషకరమైన విషయం అని , ఆత్మ గౌరవ ప్రతీక అని , ఇండ్లు పొందిన లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని ,ఇండ్లు రాని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దు అని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా వస్తాయి అని, ఇది నిరంతర ప్రక్రియ అని ,దశల వారిగా ఇండ్ల ను అందచేయడం జరుగుతుంది అని, దేశంలో ఎక్కడ లేని విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను కట్టించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని, ఆ ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. పేద వారికి భారం కాకూడదనే ఉద్దేశ్యంతో అన్ని రకాల మౌలిక వసతులతో ,సకల సౌకర్యలతో నిర్మించడం జరిగింది అని, పార్క్ ,చిన్న పిల్లలకు ఆట స్తలం, సబ్ స్టేషన్, మార్కెట్ అన్ని వసతులు కలిపించడం జరిగినది. ఇల్లు కట్టి చూడు పెండ్లి చూసి చూడు నానుడి ని నిజం చేసిన గొప్ప నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని , పేదవాడికి కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు ,రైతు బీమా , కేసీఆర్ కిట్ వంటి అనేక సంక్షేమా పథకాలతో అలరిస్తున్నారు అని,ఒక విజన్ తో ముదుకు వెళుతున్నారు అని, ప్రధానమంత్రి మోడీ రాష్ట్రంలో 8 గంటల ఉచిత విద్యుత్ ఇస్తే, మన రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మానస పుత్రిక పథకాలలో ఒకటి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం అని అన్నారు. పేదలకు ఉచితంగా ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో చేపట్టి పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలి, ఆత్మగౌరవంతో గొప్పగా జీవించాలనే గౌరవ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచనల మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించినట్టు ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. మొదటి,రెండవ దశలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేదలకు అందించాం. అక్టోబర్ 2వ తేదీన మరియు 5 వ తేదీన మూడవ దశ లో దాదాపు మరో 36,907 ఇండ్లను అందించడం జరిగినది అని, మన శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మొత్తం 1819 మందికి పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతో పారదర్శకంగా ఎంపికైన అర్హులైన లబ్దిదారులకు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా అందచేయడం జరుగుతుంది అని, ఈ నెల 27 న మూడవ దశ ఇండ్ల కేటాయింపు డ్రా తీయడం జరిగినది అని, అక్టోబర్ 2 మరియు 5 వ తేదీన ఇండ్ల కేటాయింపు జరిగినది అని, నిష్పక్షపాతం గా ,ఎంతో పారదర్శకంగా,పార్టీలకతీతంగా కేటాయింపు జరుగునని, ఎవరికి డబ్బులు ఇవ్వకూడదు అని, డబుల్ బెడ్ రూమ్ లు , మరియు గృహ లక్ష్మీ, చేతి వృత్తులకు, మైనారిటీ లకు ఆర్థిక సహాయం ను చేయడం జరుగుతుంది అని, పేదలు ఎవరు అధైర్య పడవద్దు అని ,ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇండ్ల కేటాయింపు జరుగునని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు ,

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్ఐసీ సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన ర్యాండమైజేషన్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆన్ లైన్ డ్రా నిర్వహించినట్లు వివరించారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతో పారదర్శకంగా అర్హులైన 1819 మంది లబ్దిదారులకు కేటాయించడం జరిగినది,ఇప్పటి వరకు 3 విడతలలో 2,819 మంది లబ్దిదారులకు అందచేయడం జరిగినది అని, ఆత్మ ప్రతీక అని , ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకమని , పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి చేపట్టిన బృహత్తర పథకమే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకమని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు దశల వారిగా అందచేయడం జరుగుతుంది అని ,లాటరీ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుంది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. అర్హులైన నిజమైన లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా ,పారదర్శకంగా ఉండేలా చూసి నిజమైన లబ్ధిదారులకు అవకాశం కలిపించి ఇండ్లు కెటాయించేలా చేయడం జరిగినది అని, అర్హులైన లబ్ధిదారులకు అందచేస్తామని, ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. మిగిలిన వారికి విడతల వారిగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో ఎవరి జోక్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. పేదవారు ఆత్మ గౌరవంతో బ్రతకాలనే ఉద్దేశ్యంతో ఇళ్ళు కట్టించడం జరిగిందని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. మానవ ప్రయత్నంతో లాటరీ ద్వారా కేటాయింపు చేసే ప్రక్రియ కన్నా ఇది ఎన్నో రేట్లు నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని సూచిస్తుందని ఈ ప్రక్రియ ఇండియాలో మొదటి సారిగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది అని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇవే కాకుండా స్థలం ఉన్న వారు గృహలక్ష్మి పథకం ద్వారా 3 లక్షలు రూపాయలు పొంది ఇండ్లు నిర్మించుకొనుటకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా జరగాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్.ఐ.సి సహకారంతో ర్యాండమైజేషన్ సాఫ్ట్ వేర్ ద్వారా ప్రజా ప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక చేయడం జరిగిందన్నారు.

ఈ కేటాయింపులో ఎవరి జోక్యం లేకుండా ఈ సాఫ్ట్ వేర్ నిబద్ధతతో కూడిన ప్రక్రియగా భావించ వచ్చని అన్నారు. ఎక్కువ సమయం తీసుకోకుండా తక్కువ సమయంలోనే లబ్ధి దారుల ఎంపిక ఈ సాఫ్ట్ వేర్ ద్వారా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా శివరాత్రి.సంపత్.

**శుభ తెలంగాణ** గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా శివరాత్రి.సంపత్ ను నియమించినట్టు మండల అధ్యక్షులు నూనావత్.రమేష్ నాయక్ తెలిపారు. పార్టీ కార్యనిర్వాహణలో ప్రతినిత్యం పార్టీ కోసం సేవ చేసి రాత్రనకా పగలనకా కష్టపడ్డా శివరాత్రి సంపత్ గురువారం నాడు కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు అధికార ప్రతినిధిగా నియమించినట్లు రమేష్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ముందుండి నడిపించుకపోయిన శివరాత్రి. సంపత్ కు అధికార ప్రతినిధిగా రావడం సంతోషకరమని ఆయన తెలుపుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ప్రతినిత్యం పార్టీ, కార్యకర్తలు, అంటూ కార్యకర్తలకు పిలుపునిస్తూ అధికార ప్రతినిధిగా నియమించబడ్డ శివరాత్రి సంపత్ ను వరించిందని దానికి తోడుగా కార్యకర్తల ఆశీర్వాదం కూడా ఆయనకు ఉన్నదంటూ తెలిపారు. అదేవిధంగా శివరాత్రి సంపత్ కు ఆర్థిక శు భాకాంక్షలు తెలుపుతూ ముందు ముందు రోజులలో పార్టీ కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని రమేష్ సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, మండల అధ్యక్షులు వినోద్ రమేష్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంటి స్వామి,టౌన్ అధ్యక్షులు రాసామల్ల యాకయ్య , శు భాకాంక్షలు తెలిపారు.





# ప్రజలందరూ ఆశీర్వదిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా అంటున్న బానోత్ ప్రభాస్ నాయక్

**గిరిజన మోర్చా అధ్యక్షుడు, బిజెపి పార్టీ ఆశాహా అభ్యర్థి**

**శుభ తెలంగాణ** :డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోపార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా ప్రభాస్ నాయక్ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు గుర్రాలకే టికెట్లు.. డోర్నకల్ లో గెలిచి తీరాలనే లక్ష్యంతో.. భాజపా అభ్యర్థిగా బానోత్ ప్రభాస్ నాయక్ ఒకసారి అవకాశం ఇచ్చి ప్రజలు ఆశీర్వదిస్తే... డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేసేలా ముందుకు సాగుతున్నా.. బానోత్ ప్రభాస్ నాయక్. ఈసారి గెలిచి తన సత్తా చాటేందుకు..ఉవ్విళ్లూరుతున్నా ప్రభాస్ నాయక్.

## పెద్ద అంబర్పేట్ 5వ వార్డులో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం..

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి..




**శుభ తెలంగాణ :** అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని భువనేశ్వర్ నగర్ కాలనీ లో నూతన కమ్యూనిటీ భవన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్థానిక చైర్పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ బోర్ర అనురాధ సురేష్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మున్సిపాలిటీలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ సిద్ధాంకి కృష్ణ రెడ్డి, కౌన్సిలర్లు పసుల రాజేందర్ ముదిరాజ్, వద్దేపల్లి విద్యావతి విజేందర్రెడ్డి, చల్లూరి మురళీధర్ రెడ్డి, శివశంకర్, జి. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, భువనేశ్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు సోమగోని రమేష్, ఉపాధ్యక్షులు కేమెడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోర్ర సురేష్, మహబూబ్ పాషా, కొత్తపల్లి వీరబ్రహ్మం, సభ్యులు ముత్యాలు, రమేష్, మల్లేష్, ఎల్లయ్య, అరన్, జంగయ్య, కృష్ణ, సురేందర్, వెంకటేష్, చందు, వెంకన్న, చెరుకూరి రేణుక, జగన్, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బండమీది వెంకటేష్

- నియామక పత్రం అందజేసిన చల్లమల్ల కృష్ణారెడ్డి

**శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం గ్రామానికి చెందిన బండమీది వెంకటేశంను నియమిస్తూ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ బుధవారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. డిసిసి అధ్యక్షుడు అందెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బండమీది వెంకటేశను నియమించినట్లు తెలిపారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి నియామకపు ఉత్తర్వులను బండమీది వెంకటేష్ కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డిసిసి అధ్యక్షుడు అందెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు కళ్లెం దయాకర్ రెడ్డి, 3వ వార్డు అధ్యక్షుడు ఎర్రగోని లింగస్వామి యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదగోని శేఖర్ గౌడ్, యాస నరసింహారెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీస్సులు అందరి ఉండాలి..



**శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్ మండలం బాటసింగారం గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ గణనాధుని నిమజ్జనం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డువేలం పాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, బాటసింగారం ఎంపీటీసీ కేశెట్టి వెంకటేష్, కో ఆప్షన్ నెంబర్ గౌస్ పాషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంది పెంటయ్య, యూత్ అధ్యక్షుడు మోడేపు సిద్దు, ఎలకపల్లి రాహుల్, పెద్ద అంబర్పేట్ కౌన్సిలర్లు బసవ రాజేందర్ ముదిరాజ్ పండుగుల జయశ్రీ రాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. లడ్డు వేలం పాటలో ఇరువురి మధ్య కొండూరు నరేందర్ చారి లడ్డు ప్రసాదం వేలంపాటలో లక్ష 30 వేల రూపాయలకు దక్కించుకున్నారు.

## నేడు టేక్మాల్ మండలంలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పర్యటన

**శుభ తెలంగాణ :**ఉమ్మడి మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని టేక్మాల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొంటారని టిఆర్ఎస్ టేక్మాల్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు



# ఉమరా?న్ గూడలో డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవం..

### కౌన్సిలర్ ఫ్లవర్ లీడర్ బిజెపి కరాడి శ్రీలత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**ఉమార్ ఖాన్ గూడ వెంకటేశ్వర నగర్ కాలనీ నందు డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ ఫ్లవర్ లీడర్ బిజెపి కరాడి శ్రీలత అనిల్ కుమార్, కౌన్సిలర్ సిద్దల జ్యోతి జంగయ్య విచ్చేసి పూజలు నిర్వహించి డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ ఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ.. దశలవారీగా అన్ని కాలనీలను కూడా అభివృద్ధి చేస్తూ గ్రామ అభివృద్ధి కోసం తమ వంతుగా ప్రయత్నం చేస్తామని భవిష్యత్తులో సమస్యలు లేని గ్రామంగా అలాగే కాలనీలుగా తీర్చిదిద్దేటందుకు ఎల్లవేళలా కృషి చేస్తామని పార్టీలకతీతంగా ప్రతి ఒక పనులను అలాగే సమస్యను తీర్చే టందుకు ఎల్లవేళలా కృషి చేస్తామని దానికి అందరూ కూడా గ్రామస్తులు కాలనీవాసులు కూడా సహకరించాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దల జ్యోతి జంగయ్య, కందాల బలదేవ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కందాల బిందు రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ గజ్జల ప్రమీల కృష్ణారెడ్డి, పువ్వాడ శ్రీనివాస్ గుప్తా, నల్ల ధర్మారెడ్డి, నల్ల మల్లారెడ్డి, సామల వెంకట రెడ్డి, సానం విమలాకర్ గౌడ్, ఓనమాల లక్ష్మారెడ్డి, సానం భాస్కర్ గౌడ్, నల్ల బలవంత రెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, తిరుపతి రెడ్డి, గజ్జల పెంటారెడ్డి, దాన్ రెడ్డి, చికెన్ రాజు, బిక్కు మల్ల వెంకటేష్ గుప్తా, జోహార్ గుప్తా, బ్రహ్మచారి కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తప్పిదముతో.. సర్పంచ్ కు శాపం



**వలిగొండ శుభ తెలంగాణ :**అధికారుల తప్పిదముతో సర్పంచ్ కు శాపం మారిన సంఘటన మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమే లేక అధికారుల నిర్లక్ష్యమే కానీ ఎస్సీ హాస్టల్ కి వెళ్లే విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ కు వెళ్లే దారిలో మోరీలను సర్పంచ్ రజిత, స్థానిక అధికారులతో కలిసి తన సొంత డబ్బులతో నాలుగు మోరీలను వేశారు. ఈ పనిని జులై 2022న సర్పంచ్ పనులను చేయించారు. ప్రజా ప్రతినిధులైన సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య వారు నడుస్తుంది. సర్పంచ్ రజిత గత ఏడాది క్రితం మోరీలు వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో పనిచేసిన ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కలిసి అట్టి మోరిలను తీసివేసినట్లు తెలుస్తోంది. గ్రామ ప్రథమ పౌరురాలైన సర్పంచికి కనీసం సమాచారం ఇవ్వకుండా ఆ ఇద్దరు అధికారులు మోరీలు తీసివేయడంపై ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు మండిపడుతున్నారు. ఆ ఇద్దరి అధికారుల ఇష్టరాజ్యంతో ప్రజా ప్రతినిధులను పరిగణలోకి తీసుకోకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. ఇదే అంశంపై సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య గ్యాప్ ఏర్పడినట్లు సమాచారం. మోరీలు వేసినట్లు సర్పంచి చెప్పగా, ఉప సర్పంచ్ ప్రస్తుతం ఆ మోరిలు లేవని, అవి వేస్తేనే సంతకం పెడతాను ఉప సర్పంచ్ ఆరోపించారు. ఇద్దరి అధికారుల వల్ల, ఇద్దరి ప్రజాప్రతినిధులకు పచ్చి గ్యాప్ ఏర్పడింది. ఎంపీడీవో, పంచాయతి కార్యదర్శి తప్పిదం వల్లనే ఇద్దరు ప్రజా ప్రతినిధులు మధ్య వైరంతో, ఈ సమస్యకు పరిష్కారం అధికారులె.. వెతికి సమాధానం చెప్పాల్సిన ఉంటుందని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అధికారులు బిల్లులను ఏరకంగా ఇప్పిస్తారో వేచి చూడాల్సిందే.

# క్రీడా కిట్లను పంపిణీ చేసిన జడ్పిటిసి. ఎంపీపీ



**శుభ తెలంగాణ:** గీసుగొండ మండలంలోని గ్రామాలకు మంజూరైన క్రీడా కిట్లను బుధవారం స్థానిక ఎంపీపీ భీమ గాని సౌజన్య. జడ్పిటిసి పోలీస్ ధర్మారావు ఆయా గ్రామ సర్పంచు లకు. కార్యదర్శులకు అందజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో ఎంతగానో దోహదపడతాయి అని. యువత. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సమానంగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వర్కట్ పల్లి గ్రామంలో అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలి

**బిసిలకు బిసి లోన్ల ను వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన గ్రామస్తులు**



**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో అనేక దళిత కుటుంబాలు ఉన్నప్పటికీ కేవలం ఎనిమిది మందికి మాత్రమే ప్రయోజనం చేకూర్చే విధంగా లబ్ధిదారులుగా గుర్తించడం దళితులందరినీ మోసం చేయడమేనని వెంటనే గ్రామానికి మంజూరైన యూనిట్లను అన్ని దళిత కుటుంబాలకు వర్తించే విధంగా దళిత బందును పంపిణీ చేయాలని వర్కట్పల్లి గ్రామ దళితులు డిమాండ్ చేశారు ఈరోజు వరకట్పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద దళిత బంధు అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన ధర్నాలో పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో మార్పు వస్తుంది అనుకుంటే కేవలం కొద్ది మందికి మాత్రమే ప్రయోజనం చేకూర్చే విధంగా లబ్ధిదారుల ఎంపిక జరగడం మిగతా దళితులందరినీ మోసం చేయడమేనని అన్నారు అదేవిధంగా బీసీ లక్ష రూపాయల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి బీసీ కుటుంబానికి లక్ష రూపాయల రుణాలను అందించాలని డిమాండ్ చేశారు దళిత బంధు పథకంలో అన్ని దళిత కుటుంబాలకు పథకాన్ని వర్తించే విధంగా చూడాలని లేనిపక్షంలో ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా జరగడం వల్ల నిజమైన పేదలకు లబ్ధి చేకూరే అవకాశం ఉందని కానీ గ్రామసభలకు సంబంధం లేకుండా చాటుమాటు వ్యవహారంతో ఎవరు ప్రజాప్రతినిధులు ఉంటే వారి అనుచరులకు ఇచ్చే విధంగా వ్యవహరించే పద్ధతులు మానుకోవాలని దీనిపై స్థానిక శాసనసభ్యులు జోక్యం చేసుకోవాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో వారికి తీవ్రమైన నష్టం జరుగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు సిర్పంగి స్వామి,మాడుగుల గిరి, గ్రామానికి చెందిన దళితులు,బిసిలు మీసాల శంకరయ్య,కందుకూరి స్వామి, పల్లెర్ల అంజయ్య,బంగారు మైపాల్,మీసాల యాదయ్య, మీసాల మల్లయ్య,బంగారు నరసింహ, మీసాల వాసుదేవ్,గుర్రం సుధీర్, బరిగల వెంకటేష్,మీసాల నర్సింహ,శ్రీహరి, రాములు, పార్వతమ్మ,మీసాల అండాలు, మీసాల నరసమ్మ, మీసాల అరుణ, మీసాల మంజుల, కిన్నెర లక్ష్మయ్య, మీసాల ప్రవీణ్,వినోద్, మీసాల నందికేశ్వర్, వీసం కిష్టయ్య, వీసం అంజయ్య, సిర్పంగి రమేష్,నర్రా రవి,కందుకూరి వంశీ, తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎంపీపీ



**శుభ తెలంగాణ :**గీసుగొండ మండలం కొనైమాకుల గ్రామంలో పలువురు మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలను బుధవారం స్థానిక ఎంపీపీ భీమ గాని సౌజన్య పంపిణీ చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని ఎంపీపీ సౌజన్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం



**శుభ తెలంగాణ :** ఇటివల విద్యుత్ శాఖ విడుదల చేసిన ఫలితాల్లో జె ఎల్ ఎమ్ ఉద్యోగం సాధించిన పగుడాల నరేష్,పోలిస్ శాఖ విడుదల చేసిన ఫలితాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన ముకరోజు నవీన్,సూదిని మధుకర్ రెడ్డి,రాషద్ బాబా కు ఇర్విన్ యువజన సంఘాల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు,తెలంగాణ ఉద్యమ కారుడు బొడ్డు శంకర్ మాట్లాడుతూ ఇర్విన్ గ్రామంలో అత్యంత పేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం చాలా సంతోషకరం అని అన్నారు.మీరు సాధించిన ఉద్యోగం విధినిర్వహణలో సక్రమంగా నిర్వర్తించి మీ యొక్క శాఖలకు మీ తల్లిదండ్రులకు,ఇర్విన్ గ్రామా నికి మంచిపేరు తేవాలని మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదుగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు దామర్ల అశోక్,పగుడాల దేవేందర్,మాడ్గుల కిరణ్,హరీష్ రెడ్డి,కడారి అల్లాజీ, బాతుక రమేష్,బాబా,ఆంజనేయులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీ మహాసభ



**వలిగొండ శుభ తెలంగాణ :**
వలిగొండ మండల కేంద్రంలో యాదవుల యొక్క సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలో మహాసభ ను నిర్వహించడం జరిగింది.ఈ అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు గా రెడ్లరేపాక గ్రామానికి చెందిన నోముల మల్లేష్ యాదవ్ ని ప్రధాన కార్యదర్శి గా గోపరాజు పల్లి గ్రామానికి చెందిన చిల్లర స్వామి యాదవ్ గారిని ఉపాధ్యక్షులు గా గుర్నాథ్ పల్లి గ్రామానికి చెందిన ఆవుల నర్సింహ యాదవ్ గార్లను అఖిల భారత యాదవ మహా సభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ జిల్లా ఉపాధ్యక్షుడు దేగల పాండు యాదవ్ గార్ల చేతుల మీదుగా నియామక పత్రాలను అంద జేశారు
అలాగే భువనగిరి నియోజకవర్గ అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు గా అరూర్ గ్రామానికి చెందిన ఆవుల స్వామి యాదవ్ గారిని ఉపాధ్యక్షులు గా పహిల్వా న్ పురం గ్రామానికి చెందిన వనగంటి రామాహరి యాదవ్ గారిని నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సభ జిల్లా నాయకులు గంగుల శ్రీనివాస్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ సాంస్కృతిక జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర యాదవ్ నాయకులు జినుకల దా నయ్య యాదవ్ గజ్జి ఐలయ్య యాదవ్ లు పాల్గొన్నారు

# గీసుగొండ మండల పరిషత్ ఆఫీసులో సమావేశం.



**శుభ తెలంగాణ** గీసుగొండ మండల ప్రజా పరిషత్ ఆఫీసులో అధికారులు. ప్రజా ప్రతినిధులు. ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ 2022.. 23 సంవత్సరానికి గాను మండల పరిషత్ నిధులు మంజూరైన నేపథ్యంలో చేపట్టాల్సిన పనులు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ. భీమ గాని సౌజన్య అధికారులు. ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ బెస్త



**శుభ తెలంగాణ :**చిలిపిచెడ్ మండలం సోమక్కపేట గ్రామానికి చెందిన బెస్త దశరథ కుమారుడు బెస్త శ్రీకాంత్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఎక్సైజ్ కానిస్టేబుల్ గా నియామకం పొందాడు. అనంతరం వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వనగంటి వెంకటేష్ యాదవ్ నియామకం



**వలిగొండ శుభ తెలంగాణ :**భువనగిరి యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వలిగొండ మండలంలోని పహిల్వాన్పూర్ గ్రామానికి చెందిన వనగంటి వెంకటేష్ యాదవ్ నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి అసెంబ్లీ ఇంచార్జీ వేలిమినేటి సురేష్, అసెంబ్లీ అధ్యక్షులు అవైస్ చిస్తీలు అందచేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ 200 గడపలను పూర్తి చేసినందుకు ప్రతిఫలంగా పదవిని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
www.subhatelangana.in

# ఘనంగా మెట్ బావార్చి ప్రారంభోత్సవం..

**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** అబ్దుల్లాపూర్మెట్ జాతీయ రహదారిలో ఘనంగా మెట్ బావార్చి గురువారం రోజున బానోతు మహేందర్ నాయక్ నేతృత్వంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ తదితరులు హాజరై ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మెట్టు బావార్చి బిర్యాని రెస్టారెంట్ భోజన ప్రియులకు మంచి ఆహారాన్ని అంది ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం వ్యాపారాల్లో హొటల్ వ్యాపారాలు చాలా మంచి లాభాల్లో ఉన్నాయని మరిన్ని పెట్టి దినదిన అభివృద్ధి చెందాలని, నిర్వాహకులు ఇంత సాహసం చేసి మెట్టు బావార్చి హొటల్ ప్రారంభించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం. నిర్వాహకులు బానోతు మహేందర్ నాయక్ మాట్లాడుతూ... మెట్టు బావార్చి అబ్దుల్లాపూర్మెట్ ప్రాంతంలో ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని, భోజన ప్రియలకు , బిర్యానీ మా ప్రత్యేకత, పార్సల్ సర్వీసు, మంచి వంటకాలు చేసి నాణ్యతలో రాజీ పడకుండా వినియోగదారులకు అందిస్తామని, అదేవిధంగా హొమ్ డెలివరీ, జొమోటో, స్విగ్గి సర్వీసులు కూడా ఇస్తామని మంచి రుచికరమైన నాణ్యతమైన ఆహారాన్ని అందిస్తామని, వినియోగదారులకు అందుబాటుల ధరలో లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జడ్పిటిసి బింగి దాస్ గౌడ్, మెట్టు సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, ఎంపిటిసి - 2 తాటిపల్లి రమేష్ సౌమ్య, ఉప సర్పంచ్ శివశంకర్, ఎంపీటీసీ కేశెట్టి వెంకటేష్ , కో ఆప్షన్ నెంబర్ గౌస్ పాషా, హయత్ నగర్ అబ్దుల్లాపూర్మెట్టు మండల యాదవ సంఘం అధ్యక్షులు బొడుసు శంకర్ యాదవ్, సాయి యాదవ్, భాను ప్రసాద్ యాదవ్, మెట్టు సిఐ, ఎస్ఐ, స్థానిక సర్పంచులు వార్డ్ సభ్యులు, బాటసింగారం కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గంటా శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో కార్వాన్ పాఠశాల విద్యార్థుల విజయకేతనం.

- విద్యార్థులు దేశ కీర్తి ప్రతిష్టలు పెంచాలి
- ఫిజికల్ డైరెక్టర్ హేమంత్ కుమార్ కు అభినందనల వెల్లువ
- ప్రిన్సిపాల్ నాన్సీ సుచిత్ర, ఏటీపీ శ్వేత, ముబీనా సుల్తానా






**శుభ తెలంగాణ :** మహాత్మ జ్యోతిరావు బాపులే సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అండర్ 14 విభాగంలో హైదరాబాద్ జిల్లా పరిధిలోని తుర్కపల్లి లో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం కొనసాగు తున్నాయి. ఇందులో భాగంగా దేశ్ ముఖీ క్యాంపస్ కార్వాన్ మలక్పేట్ పాఠశాల విద్యార్థులు నుండి రామకృష్ణ అను విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరిచాడు. ఈ విద్యార్థి అండర్ 14 విభాగంలో 100 మీటర్స్ పరుగు పందెంలో ప్రథమ బహుమతి, 200 మీటర్స్,పరుగు పందెంలో ప్రథమ బహుమతి, 600 మీటర్స్ పరుగు పందెంలో ప్రథమ బహుమతి, షాట్ పుట్ లో ప్రథమ బహుమతి, గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ నాన్సీ సుచిత్ర తెలిపారు. అలాగే 600 మీటర్స్ పరుగు పందెంలో ద్వితీయ బహుమతి గోవర్ధన్ అనే విద్యార్థి గెలుపొందాడు. చెస్ లో అనిల్ ద్వితీయ బహుమతి గెలుపొందాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో నెగ్గిరావడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఇండివిజువల్ ఛాంపియన్షిప్, రామకృష్ణకు రావడం జరిగిందని తెలిపారు. కార్వాన్ మలక్పేట్ స్కూల్ ఓరల్ ఛాంపియన్షిప్, మహాత్మ జ్యోతిబాపూలే సొసైటీ క్యాంపస్ కి రావడం జరిగిందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశ కీర్తి ప్రతిష్టలను పెంచాలని తెలిపారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ హేమంత్ కుమార్ ను ప్రత్యేకంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధనాచార్యురాలు నాన్సీ సుచిత్ర ,ఏటీపీ శ్వేత, డిప్యూటీ వార్డెన్ ముబీన సుల్తానా, పీడి హేమంత్ కుమార్, పీఈటి సతీష్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎర్రబెల్లి చారిటబుల్ ఆధ్వర్యంలో - ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి సతీమణి ఉషా దయాకర్ రావు



**శుభ తెలంగాణ :** గురువారం రోజున పెద్ద వంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో మరియు చిట్యాల రైతు వేదికలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ నాలుగో విడత ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో %వీశా% ఈదురు రాజేశ్వరి,%గ్రాజ% శ్రీరామ్ జ్యోతిర్మయి,మండల %దీ=ా% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన చైర్మెన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ,మాజీ %ూవీజ% చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహ రెడ్డి,సర్పంచ్లు వెనకదాసుల లక్ష్మి,కేతిరెడ్డి దీపికారెడ్డి, %వీూజ% లు ఏదునూరి శ్రీనివాస్,ఎర్ర సబిత, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, బొమ్మెరాబోయిన రాజు, పెద్దవంగర %దీ=ా% గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, ఉపసర్పంచ్లు శ్రీరాం రామ్, ఈదురు లచ్చుమ్మ,చిట్యాల గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లపు పరమేష్,మహిళాలు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ దత్త సాయి సన్నిధిలో సద్గురు పూజ భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం

**శుభ తెలంగాణ :** చిలకలూరిపేట సుబ్బయ్య తోట శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంచేసియున్న శ్రీ దత్త సాయి సన్నిధిలో ఈరోజు గురువారం పురస్కరించుకొని ఉదయం బాబా గారికి పేద పండితులచే పంచామృత అభిషేక మంగళ స్నానం అష్టోత్తర శతనామ పూజా కార్యక్రమం జరిగింది అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది ట్రస్టు చైర్మన్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ ఈ పితృ మహాలయ పక్షాల్లో అన్నదాన కార్యక్రమం చేయడం వలన పితృదేవతల శాంతించి వారి కుటుంబం పై అనుగ్రహిస్తారని అలాగనే ప్రతి గురువారం జరిగే అన్నదాన కార్యక్రమానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు మరొక విషయం తెలియజేస్తూ పంచలోహాలతో శ్రీ లలితా మాత యొక్క విగ్రహాన్ని అభిషేక అర్చనల నిమిత్తం తయారు చేపిస్తున్నామని భక్తులు ధన రేపైనా అమ్మవారి విగ్రహానికి సహకరించి అమ్మవారి యొక్క అనుగ్రహం పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు హనుమంతరావు అయినవోలు హనుమంతరావు తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు

# బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

- జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు



**శుభ తెలంగాణ :** పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండల కేంద్రంలో ని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన కర్ర శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కమలం గూటికి చేరిన యువకులకు కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ యువత బిఆర్ఎస్ నాయకుడు తుపాకీ రాముని మాటలు నమ్మడం లేదు అని, తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ నాయకులను జేబు దొంగలు గా నిర్ధారించారాని కర్ర శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు బొమ్మెరబోయిన సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, ఎస్ సి మోర్చా అధ్యక్షులు తలారి సోమయ్య, ఉడుత శ్యామ్, కొయ్యడి ముకేశ్, జలగం ఆనంద్, భాస్కర్, గజ్జి ప్రసాద్, జాటోత్ శంకర్, కోట కుమార్, పనికిరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలందరూ ఆశీర్వదిస్తే.. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా..

- గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు, డోర్నకల్ బిజెపి పార్టీ ఆశావాహ అభ్యర్థి బానోత్ ప్రభాస్ నాయక్



**శుభ తెలంగాణ :** డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోపార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు ప్రభాస్ నాయక్. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు గుర్రాలకే టికెట్లు.. డోర్నకల్ లో గెలిచి తీరాలనే లక్ష్యంతో.. భాజపా అభ్యర్థిగా బానోత్ ప్రభాస్ నాయక్ ఒకసారి అవకాశం ఇచ్చి ప్రజలు ఆశీర్వదిస్తే... డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేసేలా ముందుకు సాగుతున్నారు బానోత్ ప్రభాస్ నాయక్. ఈసారి గెలిచి తన సత్తా చాటేందుకు.. ఉవ్విళ్లూరుతున్నారు ప్రభాస్ నాయక్.

# తొర్రూర్ ఎక్సైజ్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసి

శాలువాతో సత్కరించిన పెద్ద వంగర, తొర్రూరు, నెల్లికుదురు గౌడ సంగం మండల నాయకులు.




**శుభ తెలంగాణ :** తొర్రూరు మండల కేంద్రం లో ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావుని లి మర్యాదపూర్వకంగా కలిసిన లికల్లుగీత కార్మిక సంఘం జిల్లా %ఖ+ఖా% జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.గీత కార్మికుల పక్షాన వారు మాట్లాడుతూ మాట్లాడుతూ అర్హులైన సభ్యత్వం కార్డులకు అప్లై చేసుకున్న గీత కార్మికులకు వెంటనే వారికి కార్డులు త్వరగా మంజూరు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రవళి తొర్రూరు మండల అధ్యక్షులు నల్లమస శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి దీకొండ మధు పెద్ద వంగర మండల అధ్యక్షులు ఆనపురం రవి మండల ప్రధాన కార్యదర్శి %ఁ%సోషల్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు ఎరుకల సమ్మయ్య దొమ్మటి సోమయ్యనెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణ %ఖ+ఖా% మండల కమిటీ సభ్యులు భూపతి వీరన్న బండి మల్లేష్ కొయ్యడి యక్కయ్య మొగుళ్ళగాని లింగయ్య మొగుళ్ళగాని హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు దసరా పండుగ కానుక.



**శుభ తెలంగాణ :** :-డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దసరా కానుకగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం 13,14 వార్డుల పరిధిలోని రేషన్ డీలర్ షాపు వద్ద మహిళలకు చీరలు పంపిణీ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ కానుకగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బతుకమ్మ చీరల పంపిణీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పర్వీన్ సుల్తానా సలీం , పోటు జనార్ధన్ , రేషన్ షాపు డీలర్ గుండ్రాల భాస్కర్ , సలీం పాషా , సొడం నాగమణి, నాజియా తదితర వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఓటు అడిగే హక్కు ఒక్క బిఆర్ఎస్ పార్టీకే ఉంది.

పిలుపునిచ్చిన జడ్పీ కో ఆప్షన్ ఖాసీం.



**శుభ తెలంగాణ :** జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖాసిం స్వగృహం నందు గురువారం పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. గూడూరు మండల కేంద్రంలోని పత్రిక సమావేశంలో కో ఆప్షన్ ఎండి.ఖాసిం మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ను గూడూరు మండలం నుండి 25 వేల మెజార్టీ అందిస్తామని మాట్లాడుతూ, ప్రతిపక్ష పార్టీలు కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు,అభివృద్ధి ని చూసి ఓర్వలేని వారు ప్రజలకు ఏవి పడితే అవి నూరిపోస్తున్నారని ఇకనైనా బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం పాటుపడుతుందని వారి సంతోషమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని అన్నిటినీ ప్రతిపక్ష పార్టీలు గుర్తించాలని జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఖాసిం అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ 24 గంటల కరెంటు ఇస్తూ, ప్రజలందరికీ ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటున్న ఏకైక ఎమ్మెల్యే బానోతు. శంకర్ నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం పొందిన వారందరినీ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అందరూ కూడా ఆఆ గ్రామాల ఉన్న వారందరి దగ్గరికి వెళ్లి వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు సహకరించాలని పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తలను, ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని,ఓటు అడిగే హక్కు ఒక్క బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉన్నదని ఖాసీం అన్నారు.సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, వైస్ ఎంపీపీ ఆరే.వీరన్న,మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం పాష, బిఆర్ఎస్ నాయకులు, ముఖ్యులు పాల్గొన్నారు.

# ఆదర్శ రైతు వడ్డేపల్లి నరేందర్ రెడ్డి సన్మానం చేసిన: చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి



**శుభ తెలంగాణ :** రైతులు బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటు అందియాలని చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి అన్నారు. బాటసింగారం రైతు సహకార సంఘం ఆదర్శ రైతు వడ్డేపల్లి నరేందర్ రెడ్డి కి సహకార సంఘ అధ్యక్షులు అయిన లెక్కల విఠల్ రెడ్డి శాలువా, షీల్డ్ తో సన్మానం చేసి, 5000 రూపాయలను చెక్కు రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ డైరెక్టర్స్ అయినా గంట శ్రీనివాస్ రెడ్డి, ఇటికల మహేందర్ రెడ్డి, సంఘ మేనేజర్ జక్కుల ఐలేష్, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com